Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 223 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :223 | శనివారం 9 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774



## మాజీ సైనికుడి భూ వివాదంపై విచారణ జరిపించండి

- ముఖ్యంగా అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి
- రెవెన్యూ శాఖలో ముఖ్య కార్యదర్శి స్థాయిలోనూ ఇందులో ప్రమేయం ఉందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి
- 'ఫ్రీహోల్డ్ భూముల స్వాధీనం వంటి వివాదాస్పద ఘటనల పట్ల తీవ్ర ఆందోళన చెందిన విషయాన్ని లేఖలో రాశాను.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

మాజీ సైనికుడి భూ వివాదం, విశాఖలో ల్యాండ్ గ్రాబింగ్, రెవెన్యూ సంబంధిత భూములపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ గురువారం లేఖ రాశారు. ఎండాడలో మాజీ సైనికుడి భూవివాదంపై విచారణ కోరుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రికి సైతం ఆయన లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. 'ఎండాడలో మాజీ సైనికుడి భూవివాదంపై విచారణ కోరుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రికి సైతం ఆయన లేఖ రాశారు. 'ఫ్రీహోల్డ్ భూముల - మిగతా3లో

# అన్నీ ఆయనే... అంతా ఆయనే

- టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే.
- ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు
- బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు
- అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

లోకేశ్.. చంద్రబాబు వారసుడిగా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన తనను తానూ లీడర్‌గా ప్రూవ్ చేసుకునే విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. ఏపీకి నిధులు రాబట్టే విషయంలోనైనా.. అపోజిషన్‌కు కౌంటర్ ఇవ్వడంలోనైనా..చివరికి ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న వాటర్ ఇష్యూస్‌పై కూడా తన వెర్షన్ ఏంటో వినిపించి..ఆయన సెంట్రిక్‌గా చర్చ జరిగేలా చేశారు లోకేశ్.మామూలుగా అయితే పారిశ్రామిక వేత్తలతో భేటీ అయినా.. సింగపూర్ పర్యటనకు వెళ్లి పెట్టుబడులు తెచ్చినా సీఎం చంద్రబాబు మీడియా ముందుకు వచ్చి..ఎన్ని పెట్టుబడులు తెచ్చామో..ఎక్కడెక్కడ - మిగతా3లో

## అమెరికాకు షాకిచ్చిన భారత్

- ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు తాత్కాలికంగా బ్రేక్
- డొనాల్డ్ ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం
- తాజా పరిణామాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి



## ఎస్సీఓ సదస్సుకు రండి.. ప్రధాని మోదీకి చైనా ఆహ్వానం

- 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధాని మోదీ తొలిసారి చైనాలో పర్యటించనున్నారు.
- ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు
- కాగా గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి



## 'ఉజ్వల' కొనసాగింపు, సాంకేతిక విద్యకు 'మెరిట్' స్కీమ్..

- కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇందుకోసం రూ.12,000 కోట్లు
- ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్‌ను కేంద్రం సబ్సిడీపై అందిస్తోంది.
- దేశ వ్యాప్తంగా 10.33 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం

## 14 మంది ఎస్పీఎస్ అధికారులకు ఐపీఎస్‌లుగా పదోన్నతి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్నికైనా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ విడుదల చేసింది.




# నీట మునిగిన నగరం




- రాత్రంతా పడుతున్న వాన జనాలను టెన్షన్ పెట్టించింది
- ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్టుగా క్లౌడ్ బరస్ట్ అయినట్టుగా మేగమంతా వచ్చి భాగ్యనగరంపై పడింది.
- రికార్డు స్థాయిలో కురిసిన వాన భయపెట్టింది
- కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోయాయి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

కుండపోత వర్షానికి హైదరాబాద్ ఆగమైంది. రాత్రంతా పడుతున్న వాన జనాలను టెన్షన్ పెట్టించింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్టుగా క్లౌడ్ బరస్ట్ అయినట్టుగా మేగమంతా వచ్చి భాగ్యనగరంపై పడింది. సాయంత్రం ఇళ్లకు బయల్దేరే ఉద్యోగులు, శ్రావణ శుక్రవారం పూజల కోసం సామాగ్రి కొనుక్కునేందుకు బయటకు వచ్చిన వారంతా తడిసి ముద్దై దారులు వెతుక్కొని ఇంటికి చేరారు. రికార్డు స్థాయిలో కురిసిన వాన భయపెట్టింది ఉదయం ఉక్కపోతతో అల్లాడిపోయిన జనం సాయంత్రానికి వాతావరణం చల్లబడటంతో కాస్త ఉపశమనం పొందారు. - మిగతా3లో




## 'ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే.. మీపై మేం దాడి చేస్తాం

- ఈసీకి రాహుల్‌గాంధీ వార్నింగ్
- ఇది కేవలం తన గొంతుక కాదు.. యావత్ హిందుస్థాన్ గొంతుక
- లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయి
- ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఈసీ అఫిడవిట్ కోరింది
- తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశా
- రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'
- ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి.. బీజేపీ కోసం కాదు

## వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు

- షర్మిలా హాట్ కామెంట్స్
- కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుంది
- తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర
- చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడు




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుందని ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడారు. అసలు వైసీపీకి, వైఎస్సార్‌కు ఏం సంబంధం అని నిలదీశారు. మహానేత వైసీపీ పేరు పెట్టినంత మాత్రాన ఏమైనా ఆయన వారి సొత్తా.. లేక పేటెంట్ రైటా అని షర్మిలా ప్రశ్నించారు. వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక గొప్ప ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. చివరి క్షణం దాకా తన - మిగతా3లో

## బి.సీ.ఎన్ విద్యాసంస్థల అధినేత
## బి.సి. నాగరాజ్‌కి గౌరవ డాక్టరేట్ ప్రదానం




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:**
కుప్పం నియోజకవర్గంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో 25 సంవత్సరాల పాటు అహర్నిశలు శ్రమిస్తూ,వేలాది మంది విద్యార్థుల జీవితాలను వెలుగులోకి తీసుకొచ్చిన బిసియన్ విద్యాసంస్థల అధినేత బి.సి. నాగరాజ్ కి,ప్రపంచ ప్రసిద్ధ థేమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ప్యారిస్ వారు గౌరవ డాక్టరేట్ బహుమతి ప్రదానం చేయడం ఎంతోహర్షదాయకం, గర్వకారణం బి.సి. నాగరాజ్ కేవలం విద్యను అందించడం మాత్రమే కాకుండా, పేద,అణగారిన కుటుంబాల విద్యార్థులకు కూడా సాంకేతిక, వృత్తిపరమైన విద్యను అందించి, వారిని సామాజికంగా,ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేశారు. ఆయన స్థాపించిన బీసీఎన్ విద్యాసంస్థల్లో ఇంజ నీరింగ్, డిగ్రీ, నర్సింగ్, జూనియర్ కళాశాల, స్కూల్ స్థాయిల్లో విద్యా సంస్థల నాణ్యతకు మారుపేరుగా నిలుస్తూ,ప్రతి విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం అందిస్తున్నాయి. విద్యారంగంలో ఉన్నత నైపుణ్యం, పరి పూర్ణత సాధించడానికి ఆయన తీసుకు న్న కృషి,ఉన్నత విలువలు, సమాజం పట్ల ఆయనకున్న అంకితభావం అంతా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు రూపంలో అద్భుత గుర్తింపుగా నిలిచాయి.ఈ విద్యా విప్లవాన్ని గుర్తించిన థేమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ,ప్యారిస్ వారు, బి.సి. నాగ రాజ్‌కి గౌరవ డాక్టరేట్ ను ప్రకటించి ఆయన విద్యాసేవలకు గౌరవంతెలిపారు. ఈ గౌరవం కేవలం ఆయన వ్యక్తిగత విజయమే కాదు, బిసియన్ విద్యాసంస్థల్లో విద్య అభ్యసిస్తున్న వేలాది మంది విద్యార్థుల,వారి కుటుంబాల గౌరవం, కుప్పం నియోజకవర్గ విద్యారంగానికి లభించిన గొప్ప గౌరవం.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల
## సమస్యల పరిష్కారానికి వినతి



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 08:**
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బందికి వెంటనే బదిలీలు చేపట్టాలని ప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాఘవ రెడ్డి మరియు సంఘ సభ్యులు శుక్రవారం శాసనమండలి సభ్యులు మరియు ప్రభుత్వ విప్ అయిన డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ... అన్ని ప్రభుత్వ శాఖల్లో ఏప్రిల్ మరియు మే నెలలోనే బదిలీలను పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సిబ్బందికి ఇప్పటివరకు బదిలీలు నిర్వహించక పోవడం వల్ల సిబ్బంది అందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే బదిలీలు నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల రీడిసిగ్నేషన్ను ఆమోదించి అమలు చేయాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జీవో నెంబర్ 42ను వెంటనే రద్దు చేసేలాగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించే విధంగా వెంటనే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హామీ ఇచ్చారు. దీనిపట్ల ప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాఘవరెడ్డి, సంఘ సభ్యులు నందీశ్వరయ్య, శ్రీనివాసులు, బాలాజీ, వెంకటేష్, మాధవి, నారాయణమూర్తి తదితరులు కంచర్ల శ్రీకాంత్‌కి కృతజ్ఞతలు తెలిపారు.




## వైభవంగామూడవ శ్రావణ శుక్రవారం వ్రతం వేడుకలు

**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని వివిధ దేవాలయాల్లో ఇళ్లలో మూడవ శ్రావణమాస శుక్రవారం పురస్కరించుకొని లక్ష్మీ దేవిని ప్రతిష్ఠింపజేసి అమ్మవారికి ఆభరణాలతో, పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పలు పిండి పదారాలతో నైవేద్యం సమర్పించి అమ్మ కటాక్షం పొందాలని ప్రార్థించుకొన్నారు.

## విద్యార్థి సంఘాలను
## పాఠశాలల్లోకి అనుమతించండి

**ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ డిమాండ్**



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:**
అన్నమయ్యజిల్లా పీలేరు కార్పరేట్ పాఠశాలల్లో చదువుతున్న ఆడబిడ్డలకు పాఠశాల యాజమాన్యం కనీస భద్రత కల్పించడంలో విఫలమైందని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను పాఠశాల విషయాలపై ఎప్పటికప్పుడు ఆరా తీసి పాఠశాల విషయాలు కనుక్కుంటూ ఉండాలని తెలిపారు. అనేక మంది విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న వాటిని తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ కారణంగా విద్యార్థుల తరఫున గొంతువినిపించే విద్యార్థి సంఘాల పైఅక్కసుతోనే టిడిపి ప్రభుత్వం ఆ యొక్క జీఓను తీసుకొచ్చిందని ఆయన తెలిపారు.విద్యార్థిసంఘాల గొంతు నొక్కాలి అని రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని జీవోలు ఇచ్చిన తాము భయపడే ప్రసక్తి లేదని విద్యార్థుల సమస్యలపై కచ్చితంగా పోరాడుతామని తెలియజేశారు.

# పదహారేళ్ళ శ్రీసిటీ ప్రగతి ప్రస్థానం

### 45 వేల కోట్ల పెట్టుబడులు, 31 దేశాలకు చెందిన 240ం పరిశ్రమలతో సుస్థిర అభివృద్ధి .

**శ్రీసిటీ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 08:**
భారతదేశ పారిశ్రామిక నమూనాను మార్చి ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన శ్రీసిటీ దిగ్విజయంగా తన 17 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ లోని వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష నుండి పుట్టిన శ్రీసిటీ, అనతి కాలంలోనే ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌళిక వసతులతో, అత్యధిక పారిశ్రామిక పెట్టుబడులను ఆకరిస్తూ, దేశంలోని వివిధ పారిశ్రామిక నగరాలలో అగ్రగణ్యంగా నిలిచింది.ప్రపంచ తయారీ కేంద్రంగా.



ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులో తిరుపతి జిల్లాలో 2008, ఆగస్టు 8 న ప్రారంభించబడిన శ్రీసిటీ, 8,000 ఎకరాల విస్తీర్ణంలో భారతదేశంలో అతిపెద్ద ఏకీకృత వ్యాపార నగరం ఈ పారిశ్రామిక కేంద్రం దాదాపు 45 వేల కోట్ల పెట్టుబడులతో 31 దేశాలకు చెందిన 240ం ప్రపంచ ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలకు నిలయమైంది. 35 జపనీస్ కంపెనీలకు ఆతిథ్యం ఇస్తూ, దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలిచింది. తన ప్రయాణంలో శ్రీసిటీ పలు అద్భుతమైన మైలురాళ్లను అధిగమించింది. రూ. 65,000 కోట్లకు పైగా ఎగుమతులు చేపట్టింది. 65,000ం ప్రత్యక్ష ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. వీరిలో 52% మహిళలు ఉంటూ “స్త్రీ సిటీ” అనే బిరుదు దక్కించుకుంది. నాలుగు ఓడరేవులు, రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు సమీపంలో వుంటూ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఐజిబిఆర్ గోల్డ్-రేటెడ్ గ్రీన్ ఎన్విరాన్‌మెంట్‌తో “మేక్ఇన్ఇండియ ఫర్‌దివరల్డ్” నినాదానికి ప్రతిబింబంగా అవతరించింది. ఆత్మనిర్భర్ భారత్‌కు కార్యరూపం..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రగతిశీల విధానాల ప్రోత్సాహంతో ‘మేక్ ఇన్ ఇండియా’ ‘ఆత్మనిర్భర్ భారత్’ దార్శనికతకు దర్పంలా నిలిచింది. టూత్ బ్రష్‌ల నుండి ఆటోమొబైల్స్ వరకు, స్టీల్ ఫాస్టెనర్‌ల నుండి మెట్రో కోచ్‌ల వరకు, ఫుడ్ ప్రాసెసింగ్ నుండి ఎయిర్ కండిషనర్‌ల వరకు విభిన్న తయారీ రంగాలకు చెందిన కోల్గేట్, మోండెలెజ్, డైకిన్, ఆల్‌స్టామ్, కెల్లాగ్స్, ఇసుజు, కింబర్లీ-క్లార్క్ వంటి గ్లోబల్ సంస్థలు దేశీయ మార్కెట్‌లకు అవసరమైన ఉత్పత్తులను ఇక్కడ తయారు చేస్తాయి. 60 కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తాయి. భారతదేశ విదేశీ మారక నిల్వలను బలోపేతం చేస్తాయి.ఎయిర్ కండిషనింగ్ తయారీలో అత్యంత వ్యూహాత్మక నగరంగా ప్రాముఖ్యత సంతరించుకుంది. అన్ని ప్రధాన ఏసి యూనిట్ల తయారీదారులు ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేశారు. 2027 నాటికి శ్రీసిటీ భారతదేశ ఏసి అమ్మకాలలో 60% కంటే ఎక్కువగా దేశ ఏసి ఎగుమతుల్లో 80% వాటాను కలిగి ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి. ఈ విజయం ప్రముఖ ప్రపంచ తయారీ గమ్యస్థానంగా భారత దేశం స్థానాన్ని బలోపేతం చేస్తుంది. 2025లో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీసిటీకి అదనంగా 2,000 ఎకరాలను కేటాయిం చడం దాని శ్రీసిటీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను గుర్తించింది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలలో ఒకటైన ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీలో అడుగుపెట్టడం మరో ప్రధాన మైలురాయి. 300 ఎకరాలలో రూ. 7,000 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా 1,500ం ప్రత్యక్ష ఉద్యోగాలు, మరిన్ని పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నట్లు అంచనా. అదే సమయంలో దేశీయ ఎగుమతి మార్కెట్లకు స్థానిక ఉపకరణాల తయారీని ఇది పెంచుతుంది.శ్రీసిటీ నమూనాకు జాతీయ గుర్తింపు. శ్రీసిటీ ప్రగతి ప్రయాణం జాతీయ దృష్టిని ఆకర్షించడం విశేషం. శ్రీసిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ తయారీ రంగం ఆర్థికంగా బలపడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కితాబిచ్చారు. శ్రీసిటీ భవిష్యత్ వృద్ధి భారతదేశ జిడిపికి కీలకమని ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ అభివర్ణించారు. ప్రపంచంలోని అత్యుత్తమ పారిశ్రామిక నమూనాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. నీతి ఆయోగ్ సిఇఒ డాక్టర్ బి.వి. ఆర్.సుబ్రహ్మణ్యం శ్రీసిటీ పర్యావరణ నిర్వహ ణ, ప్రపంచ సమ్మిళితత్వాన్ని కొనియాడారు. ఈ ప్రాంతం యొక్క నీటి నిల్వ వినియోగ విధానా లు, వరద నివారణ వ్యవస్థలను హైలైట్ చేశా రు. జపాన్, రష్యా, యుకె, బెల్జియం తదితర విదేశీ దౌత్యవేత్తలు రాయబారులు దాని ప్రపం చ సామర్థ్యాన్ని అభినంధించారు.వర్క్-లివ్-లెర్న్-ప్లే’ సూత్రంతో SEZ, DTZ, FTWZ, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌లుగా విభజించబడి సమ్మిళిత వృద్ధికి చిరునామాగా మారిన శ్రీసిటీ మోడల్ భారతీయ పారిశ్రామిక ప్రణాళికలో అరుదైనది. దీని సమ్మతి ఆధారిత భూసేకరణ, మహిళల ఉపాధి దృష్టి, ప్రశాంత పారిశ్రామిక అనుకూల వాతావరణం నూతనంగా అవతరిం చనున్న పారిశ్రామిక కేంద్రాలకు ఓ చక్కని కేస్ స్టడీగా చెప్పొ చ్చు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్, కోపెన్‌హాగన్ బిజినెస్ స్కూల్ భారతదేశంలోని ఐఏఎస్ శిక్షణ అకాడమీలు వంటి ప్రముఖ సంస్థలు శ్రీసిటీ మోడల్‌ను భవిష్యత్తు అభివృద్ధికి ఒక ప్రామాణికంగా నమోదు చేశాయి. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ విజన్ 2047 లో భాగంగా ఆర్థిక అభివృద్ధిపై ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ రాష్ట్రవ్యాప్తంగా శ్రీసిటీ మోడల్‌ను అనుసరించాలని గట్టిగా సిఫార్సు చేయడం గమనార్హం. వ్యాపారమే కాదు.. సామాజిక సేవలోను. పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు పరిసర ప్రాంతాల సామాజిక ఆర్థికాభివృద్ధిలోను శ్రీసిటీ పాత్ర, ప్రభావం శ్లాఘనీయం. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ పరిశ్రమల భాగస్వామ్యంతో శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సేవలు, సామాజిక మౌళిక సదుపాయాలు, జీవనోపాధి వంటి వివిధ కీలక సామాజిక అవసరాలపై సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు గత 17 ఏండ్లుగా కొనసాగిస్తున్నారు. 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుని శుక్రవారం (8.8.2025) తిరుపతి ఎన్టీఆర్ ట్రస్ట్ తో కలసి శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పలు పరిశ్రమల ఉద్యోగులు, విద్యార్థులు ఇందులో రక్తదానం చేశారు. ప్రపంచ పటంలో స్థానం. ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల నుండి “మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్” వరకు శ్రీసిటీ 17 సంవత్సరాల ప్రయాణం

# ఫ్రైడే డ్రైడే సక్రమంగా పాటిస్తే లక్ష్మీకరమే

### ప్రతి డ్రైడే-లక్ష్మీకరమే
### ప్రతి శుక్రవారం - లక్ష్మీ వారమే
### హెల్త్ సూపర్వైజర్ కామరాజు....


**రేణిగుంట,చిత్తూర్ ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:**
రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణిఆదేశాల మేరకు రేణిగుంటలోని బుగ్గవీధిలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ హెల్త్ సూపర్వైజర్ కామరాజు ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం విజయవంతం అయ్యేందుకు ఆరోగ్యం, సంపద, సమయం చాలా ముఖ్యమని, ఐతే సంపదలు పెంచుకునేందుకే సమయం వినియోగిస్తూ చాలా మంది ఆరోగ్యాన్ని లెక్క చేయరని, ఎంత సంపాదించినా ఆరోగ్యం దెబ్బతింటే మళ్ళీ దాన్ని పొందడం కోసం అన్ని సంపదలు వదులుకున్నా తిరిగి పొందటం కష్టమని తెలిపారు.నిల్వ ఉండే నీటిలో మాత్రమే దోమలు గ్రుడ్లు పెడతాయని,ఒక్కో ఆడదోమ ఒక్క సారికే సుమారు 200 గ్రుడ్లు పెడుతుందని,ఆ గ్రుడ్లు 8-10 రోజులలో తిరిగి ప్రౌఢ దోమలుగ వృద్ధి చెందుతాయని, అందుకే ప్రతి శుక్రవారం భారతీయ గృహిణులు తమ ఇంట మరియు ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి శుభ్రంచేసి తిరిగి తమ అవసరాల మేరకు పట్టుకుంటారనీ, ఈ విధంగా చేయడంతో దోమలు పెట్టిన గ్రుడ్లు వాటి లార్వా, ప్యూపా దశలలోనే నశించి ప్రౌఢ దోమల ఉత్పత్తి అరికట్టబడి దోమల వ్యాధుల నివారణ సాధ్యమౌతోం దనే నిజంమనం తెలుసుకోవాలని అన్నారు. దీనిలో దాగివున్న సత్యం తగిన సమ యంలో తగిన విధంగా మన పూర్వీకులు ఎలా వ్యవహరించారో, నేటికీ అది ఎలా కొనసాగుతూ ఉందో,అది నేడు మనం ప్రతి శుక్రవారాన్ని డ్రైడేగా పాటించాల నడంలో కూడా ఉందన్నారు. ఇదంతా ఎందుకంటే కొన్ని రకాల వ్యాధులు నివారించడంలో భారతీయుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు ఎలా ఉపయోగపడుతున్నాయో గమనిస్తే తెలుస్తుందన్నారు. ప్రతి శుక్రవారం భారతీయ మహిళలు తమ ఇంటిని, ఇంటి పరిసరాలను శుభ్రం చేస్తారు. దుమ్ము - ధూళి, చెత్త - చెదారం ఊడ్చి శుభ్ర పరుస్తారు. నీటిని ల్వలను తొలగించి శుభ్రపరచి మరలా తమ అవసరాలకు నీటిని నిల్వ చేసుకుం టారు.సుమారు పది రోజుల్లో జరిగే దోమల పుట్టుకను వారం వారం జరిగే ఫ్రైడే డ్రైడేతో దోమల గ్రుడ్లు దోమలుగ వృద్ధి చెందక వాటి లార్వా, ప్యూపా దశల్లోనే నశిస్తాయి. దీంతో దోమల వృద్ధి జరగక దోమకాట్లు లేక, దోమల వ్యాధుల వ్యాప్తి జరగదు. ప్రతిశుక్రవారం మహిళలు నిర్వ హించే ఇలాంటి శుభ్రతా కార్యక్రమాలే నేటి ఫ్రైడే - డ్రైడే నిర్వహణలో మనకు కనిపిస్తాయి. అందుకే దోమల వ్యాధులు వాటి జ్వరాలు ఆ ఇంట రావు. ఆసుపత్రికి వెళ్లి అనవసరంగా ఖర్చులు పెట్టే పరిస్థితి ఆ ఇంట్లో ఉండదు. ఉన్న ధనం ఉంటుంది. ఆ ఇల్లు ఆరోగ్యంగా ఉండి సకల సంపదల నిలయమై విరాజిల్లుతుంది. అంతే కాకుండా తమ ఇంటి గడప కు పసుపు కుంకుమ పెట్టడం,ఇంటి తలుపు, ద్వార బంధనాలకు మామిడి ఆకులు పూల తోరణాలు కట్టడం మనం చూస్తూ ఉన్నదే. పసుపు మరియు కుంకుమలలోని టర్మెరిక్ ఔషధ గుణాలు, మామిడి ఆకుల లోని వగరు, పూల సువాసనలు అనేక రకాల క్రిమి కీటకాలను ఇంటి దాపులకు రాకుండా చేస్తాయి. ఆకాలంలో ఇంటి వాకిట వేసే బియ్యపు పిండి ముగ్గులు కూడా చీమలు, క్రిములు, కీటకాలు ఏవీ కూడా గృహంలోనికి రాకుండా వాకిటకు ఆవలనే ఆగేలా చేశాయి. అందుకే ప్రతి శుక్రవారం భారతీయ మహిళలు తమ ఇంట్లో పలు పరిశుభ్రతా కార్య క్రమాలు నిర్వహిస్తారు. ఈవిధంగా చేయడం వలన జబ్బులురావు, ఉన్న డబ్బులుపోవు. ఆసుపత్రికి వెళ్లి అనవసరంగా ఖర్చులు పెట్టే పరిస్థితి కూడా ఆ ఇంట్లో ఉండదు. ఉన్న ధనం ఉంటుంది. ఆరోగ్యం, సకల సంపదలు ఉండి లక్ష్మీకరమై ఆ ఇల్లు శోభిల్లుతతూ ఉంటుందన్నారు. శుక్రవారం శుభ్రతలు పాటించే ఇంట్లోకి సకల సంపదలకు అధి దేవత



అయిన లక్ష్మీదేవి తప్పక అడుగు పెడుతుంది అనే మన భారతీయ మహిళల నమ్మకం నిజమని అందుకే “శుక్రవారం - లక్ష్మీవారం” అయ్యిందని పేర్కొన్నారు. శుక్రవారాన్ని ప్రతి ఇంటా డ్రైడేగా పాటించాలి అనడంలో ఉన్న ఆరోగ్య సూత్రం భారతీయమహిళల ఆలోచనలలో కూడా ఉందని నిరూపించబడిందని, వారి నమ్మకాన్ని నిరూపించేదే ఫ్రైడే - డ్రైడే అని అందుకే “ప్రతీ శుక్రవారంకూడా లక్ష్మీ కరమే” అని పేర్కొంటూ రేణిగుంటలోని బుగ్గ వీధిలో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు వారం వారం డ్రైడే ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లోహిత, ఆశాకార్యకర్తలు షంషాద్, రుక్మిణి పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:**



మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా ఆచరించారు. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ దేవికి వ్రతాన్ని ఆచరిస్తారు. పట్టణంలోని హరి మందిరంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతాన్ని కన్నుల పండుగల నిర్వహించారు అంతేకా కుండా ప్రతి ఇంటిలోనూ అమ్మవారిని నెలకొల్పి పూజలు చేశారు. మృత్యుంజేశ్వర స్వామి ఆలయం పార్వతీదేవి ఆలయం చౌడేశ్వరి ఆలయం మండలంలోని పలు ఆలయాల్లో వరలక్ష్మీదేవి వ్రతాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.



## బోయకొండ గంగమ్మ
## పాలకమండలి నియామకానికి నోటిఫికేషన్ విడుదల



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగష్టు 08:**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ పాలకవర్గ నియామకానికి నోటిఫికేషన్ విడుదల అయినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ నుంచి ఈ మేరకు ఉత్తర్వులు అందినట్లు ఆయన వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 27లోపు బోయకొండ గంగమ్మ దేవస్థానంలో దరఖాస్తు చేసుకోవ చ్చునన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలు మేరకు దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు దేవస్థానంలో సంప్రదించాలని ఆయన కోరారు.

# అన్నీ ఆయనే... అంతా ఆయనే...

-మొదటిపేజీ తరువాయి

పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నారో క్లియర్ కట్‌గా చెప్పేశారు. కానీ ఈసారి చంద్రబాబుకు బదులు లోకేశ్ ప్రెస్‌మీట్ పెట్టి..ఏపీ టు తెలంగాణ.. టీడీపీ టు వైసీపీ వయా జనసేన..ఇలా అన్ని అంశాలపై కన్ఫ్యూజన్ లేకుండా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.సింగపూర్ పర్యటనతో ఏపీకి రూ.45 వేల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పిన లోకేశ్..జగన్ హయాంలో మధ్య బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. విశాఖను ఐటీ హబ్‌గా డెవలప్ చేయాలనేది తమ ప్లాన్ అని చెప్పుకొచ్చిన ఆయన..ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్, జగన్ అరెస్ట్ ఇలా అన్ని అంశాలను టచ్ చేస్తూ..లోకేశ్ మాట్లాడిన తీరు ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. ఏ విషయంలోనూ హైరాన పడకుండా చాలా జాగ్రత్తగా మీడియాను అడ్రస్ చేశారు యువనేత.పైగా ప్రభుత్వం తరపున అఫీషియల్ వాయిస్‌గా ఇన్ అండ్ అన్ని టాపిక్స్‌పై ఆన్సర్ చేశారు. సెన్సిటీవ్ ఇష్యూగా ఉన్న బనకచర్లపై ఏపీ సర్కార్ స్టాండ్‌ను చెప్పేశారు లోకేశ్. రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు తీసుకునే తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందా అంటూ కీలక వ్యాఖ్యలు చేసి..బీఆర్ఎస్ లీడర్లు ప్రెస్‌మీట్ పెట్టేలా చేశారు. జగన్



అరెస్ట్ ఉంటుందా అంటూ మీడియా ప్రశ్నిస్తే కూడా అరెస్ట్ ఉంటుందని కానీ..అరెస్ట్ చేయమని కాని చెప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని చెప్పుకొచ్చారు. టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే. ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు. బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు. అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు. అలా అని మంత్రులు, వారి అనుచరుల తీరుతో ప్రభుత్వానికి బ్యాడ్ నేమ్ వచ్చేలా బిహేవ్ చేస్తే లైట్ తీసుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో..అటు పార్టీ పరంగా తన అవసరం ఉన్న దగ్గర అన్నీ తానై మాట్లాడుతున్నారు. నిధుల కోసం కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు.మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. ఆ మధ్య ఢిల్లీ వెళ్లి వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరపున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది.ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు. ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చారు. తాజా ప్రెస్‌మీట్‌తో మరోసారి లోకేశ్ తన మార్క్ చూపించారు. ఏపీ ప్రభుత్వం తరపున కీలక అంశాలపై చంద్రబాబు తప్ప ఎవరు మాట్లాడినా..ప్రభుత్వం స్టాండ్ ఏంటో అంత క్లారిటీ ఉండకపోవచ్చు. బట్ లోకేశ్ కామెంట్స్‌తో కాళేశ్వరం టు బనకచర్లతో..వైసీపీకి సంబంధించిన అంశాలపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. దీంతో చంద్రబాబు తర్వాత లోకేశ్..ఇక పార్టీలో ప్రభుత్వంలో అంతా చిన్నబాబే అంటూ మరోసారి ప్రచారం

# షర్మిళకు చెక్ ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్స్

**విజయవాడ :** ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టిందా? రాష్ట్రంలో పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోందా? షర్మిలను ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ తీయాలని భావిస్తున్నారా? వైసీపీని బలహీనపరిచి ఆ స్థానంలోకి రావాలని కాంగ్రెస్ చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇకనుంచి సీనియర్ల సేవలను వినియోగించుకుని పార్టీని బలోపేతం చేయాలని వైసిపి హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పార్టీకి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు రావడంతో పాటు ఓ పాతికమంది సీనియర్లతో జంబో కమిటీని ఏర్పాటు చేశారు. షర్మిల సేవలను విస్తృతంగా వాడుకోవడం ద్వారా.. ఆమెను ఈ నాలుగేళ్ల పాటు ప్రజల్లో ఉంచడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉంది. తద్వారా ఏపీలో కాంగ్రెస్ బలం పెంచాలని భావిస్తోంది.ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్ గా బాధ్యతలు స్వీకరించారు షర్మిల. ఆమె సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న విమర్శ ఉంది. అదే సమయంలో సీనియర్లు సైతం ఆమెకు సహకారం అందించడం లేదన్న ఆరోపణ కూడా ఉంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏపీ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చింది. పిసిసి చీఫ్ గా షర్మిలను కొనసాగిస్తూనే.. వర్కింగ్ ప్రెసిడెంట్గా కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీలను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఓ 25 మందితో కూడిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీని కూడా నియమించింది కాంగ్రెస్. వారిని కలుపుకొని ముందుకెళ్లాలని పిసిసి చీఫ్ నకు ఆదేశించింది హై కమాండ్.కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఓ 25 మందికి చోటు దక్కింది. ఈ కమిటీకి చైర్మన్గా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ఉంటారు.



పిసిసి అధ్యక్షురాలు షర్మిల, పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, చింతా మోహన్, జెడి శీలం, కిల్లి కృపారాణి వంటి వారికి చోటు కల్పించారు. వీరితో పాటు కేవీపీ రామచంద్రరావు, జిబి హర్ష కుమార్, తులసి రెడ్డి వంటి సీనియర్లు కూడా ఈ కమిటీలో ఉంటారు. షర్మిలను ముందు పెట్టి పార్టీని నడిపించే బాధ్యత వీరికి అప్పగించనున్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీలో విధానపరమైన నిర్ణయాలు ఈ కమిటీ తీసుకొనుంది.షర్మిల నాయకత్వ బాధ్యతలు మారుస్తారని అంతా ప్రచారం నడిచింది. అయితే అందులో ఎంత మాత్రం నిజం లేదని తేలిపోయింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయితే ఆ పార్టీ నుంచి చాలా మంది నేతలు బయటకు వెళ్లిపోయారు. అవకాశం లేని చాలా మంది నేతలు అదే పార్టీలో కొనసాగుతున్నారు. వారంతా సైలెంట్ గా ఉన్నారు. అందుకే షర్మిల కు సహకారం అందించి పార్టీని బలోపేతం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తారన్నది ఒక అంచనా. అందుకే ఉత్తరాంధ్రకు చెందిన ఓ మాజీ మంత్రి, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ బలమైన వ్యక్తిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీలో ఉన్న బలమైన నేతలు కొంతమందిని కాంగ్రెస్‌లోకి రప్పించగలిగితే మాత్రం.. ఆ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం. కానీ ఆ ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్

**విజయవాడ :** విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగించడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సిందే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే "అస్ట్రామ్" అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో



కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా, రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరగాళ్లను వేగంగా గుర్తించగలుగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకు సంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్ధవంతంగా స్పందించగలుగుతున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

## వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు..

-మొదటిపేజీ తరువాయి

జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర అని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఈ దేశానికి దిశా నిర్దేశం వైఎస్సార్ అని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే పరమావధిగా చివరి దాకా పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. ఇంతటి ప్రజాభిమానం కలిగిన గొప్పనాయకుడిని నీచ రాజకీయాలు చేసే వారితో కలిపి ఆపాదిస్తారా.. అని షర్మిలా మండిపడ్డారు.ఆయన విగ్రహాల మీద కక్ష రాజకీయాలు చేస్తారా అని ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైఎస్సార్ మరణం తర్వాత నాటి ప్రభుత్వం అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని షర్మిలా గుర్తు చేశారు. వైఎస్సార్ విగ్రహం చుట్టూ వైసీపీ అక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోమని సూచించారు. కానీ ఇదే సాకుగా చూపి వైఎస్సార్ విగ్రహాల మీద చేయివేస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. వైసీపీకి వైఎస్సార్ విగ్రహాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తొలగించిన చోట వెంటనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని.. కూటమి ప్రభుత్వాన్ని షర్మిలా డిమాండ్ చేశారు.

## మాజీ సైనికుడి భూ వివాదంపై విచారణ జరిపించండి

-మొదటిపేజీ తరువాయి



స్వాధీనం వంటి వివాదాస్పద ఘటనల పట్ల తీవ్ర ఆందోళన చెందిన విషయాన్ని లేఖలో రాశాను. మీడియా ద్వారా ఈ వ్యవహారాలు ప్రస్తుతం మీ దృష్టికీ వచ్చాయి. వాటిలో కొన్ని ముఖ్యమైన ఆధారాలనూ ఈ లేఖకు జత చేశాను. ఆయా భూములు స్వాధీనపరచడం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, సీనియర్ అధికారులు, రాజకీయ నేతల ప్రమేయం వంటి అంశాల్లో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. రెవెన్యూ శాఖలో ముఖ్య కార్యదర్శి స్థాయిలోనూ ఇందులో ప్రమేయం ఉందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా ఈ విషయంపై న్యాయ విచారణ అవసరమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకుని, నిష్పక్షపాతమైన విచారణ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలి. ప్రజల్లో పరిపాలనపై విశ్వాసం పునరుద్ధరించడానికి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. భూ కబ్జాదారులు, తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి' అని ఆ లేఖలో బొత్స కోరారు.

## ఆ ఐదుగురిపైనే భారమంతా

-మొదటిపేజీ తరువాయి

ఆ జిల్లాల్లో పార్టీ బాధ్యతలను అధ్యక్షుడితో కలిసి పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జక్కంపూడి రాజా కొనసాగుతున్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కూడా.

అన్నం రెడ్డి అదీప్ రాజుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి బాధ్యతలు అప్పగించారు.

కారుమూరి సునీల్ కుమార్ కు కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. పేర్ని కిట్టుకు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల బాధ్యతలు ఇచ్చారు. భూమన అభినయ రెడ్డికి ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల బాధ్యతలు ఇచ్చారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వైయస్సార్ కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలను కేటాయించారు

# నీట మునిగిన నగరం

-మొదటిపేజీ తరువాయి



అయితే వాన ముంచెత్తుతుందని వారు అనుకోలేదు. ప్రశాంతంగా చల్లగాలిలో ఇంటికి బయల్దేరారు. నాలుగు చినుకులు పడేలోపు ఇంటికి చేరుకుందామని కొందరు, అలాషికారుకు వెళ్లిన వాళ్లు మరికొందరు, ఇలా వివిధ కారణాలతో వెళ్లిన వాళ్లంతా టెన్షన్ పడేలా వాన దంచి కొట్టింది. ఈ రాత్రికి ఇంటికి చేరుకోగలమా అనేలా కమ్మేసింది. ఊపిరి తీసుకునే ఛాన్స్ కూడా అన్ని ప్రాంతాలను కుమ్మిపడేసింది. కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోయాయని సాధారణంగా చెప్పుకుంటారు. కానీ ఈసారి అన్ని ప్రాంతాలు నీట మునిగాయి. అపార్ట్‌మెంట్‌లలోకి నీరు వచ్చి చేరింది. ఆఫీసుల్లోకి నీరు వచ్చింది. లిఫ్టుల్లోకి కూడా వరద నీరు చేరింది. ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని తేడా లేకుండా ఈ చివరి నుంచి ఆ చివరి వరకు ఎక్కడ చూసిన ముంపు సీన్లు కనిపిస్తున్నాయి.అపార్ట్మెంట్‌లలోకి వరద నీరు చేరడంతో కార్లు, ఇతర వాహనాలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. వ్యక్తులు కూడా కొట్టుకుపోయారు. బయటకు వెళ్లిన వాళ్లంతా అతి కష్టమ్మీద ఇంటికి చేరుకున్నారు. ఓలా ఉబర్‌లో వాహనాలు కూడా బుక్ కాలేదు. ఇంటికి చేరే దారి నడుచుకుంటూనే వర్షం లో తడుస్తూ చేరుకున్నారు.వర్షం ధారళంగా కురిసింది రెండు గంటలే కానీ దాని ప్రభావం మాత్రం రాత్రంతా ఉంది. ఆ తర్వాత కూడా వాన తెలిపిరి ఇవ్వలేదు. జల్లుల రూపంలో పడుతూనే ఉంది. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు అక్కడి ప్రజలను వేరే ప్రాంతాలకు తరిలించారు. వర్షాలు వదిలే వరకు ఎవరూ బయటకు రావద్దని సూచించారు. చాలా ప్రాంతాల్లో డ్రైనేజీలు ఉప్పొంగుతూ కనిపించాయి. ఇది కూడా వరద ఉప్పొంగడటానికి కారణమైంది.హైదరాబాద్‌లో మరోసారి కుండపోత వాన కురిసింది. సరిగ్గా సాయంత్రం వేళ భారీ వర్షం కుమ్మేయడంతో జనజీవనం అస్థవ్యస్తమైంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో రోడ్లపై వరద పోటెత్తింది. పలు ప్రాంతాల్లో వరద నీరు చేరింది. పలు కాలనీల్లో లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దాదాపు హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలను వర్షం కుమ్మేసింది. హైదరాబాద్‌లో వర్షపాతం విషయానికి వస్తే.. సిటీలో శేరిలింగంపల్లి జోన్‌లో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఇక్కడ 14.3 సెంటీమీటర్ల వర్షం కురిసింది. శ్రీనగర్ కాలనీ, ఖైరతాబాద్, సరూర్‌నగర్ ప్రాంతాల్లో 12 సెంటీమీటర్లకు పైగా వర్షం పడింది. ఉప్పల్, ఎల్బీనగర్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక అమీర్‌పేట్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, నాగోల్, హయత్‌నగర్ ప్రాంతా ల్లో 10 సెంటీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణ అధికారులు చెబుతున్నారు.

## మహాభారతం ఆలయంలో
# వరలక్ష్మీ వ్రతంపూజ కార్యక్రమం

వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:





వెదురుకుప్పం మండలం మహాభారతం ఆలయంలో వరలక్ష్మీ వ్రతం పూజలో ఈనాటి ఉభయ దాతలు మాజీ ధర్మకర్త బండి ఉమాపతి రెడ్డి, వాణి దంపతులు కుటుంబ సభ్యుల ద్వారా పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కార్యనిర్వహణ కమిటీ సభ్యులు మరియు మహిళలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగినది, ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించడం జరిగినది.

## బోయకొండ గంగమ్మ ఆలయంలో
# రాహుకాల అభిషేక విశేష పూజలు



చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు08:
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అభిషేక విశేష పూజలు నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారం ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి ఉదయాన్నే అమ్మవారికి వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు విశేష అభిషేకాలు చేశారు చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. పాత కళ్యాణ కట్ట వద్ద అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## గాయపడ్డ స్కూటరిస్ట్‌ను కాపాడి
# మానవత్వం చాటుకున్న గువ్వల రమేష్ రెడ్డి



చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్ ఆగస్టు 08:
రోడ్డు ప్రమాదంలో గాయపడిన ద్విచక్ర వాహన దారున్ని కాపాడి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నాడు చౌడేపల్లి తిరుపతి ప్రధాన రహదారిలో చౌడేపల్లి సోమల మధ్య సదమ్‌కు చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంలో వెళుతూ కిందికి పడిపోయాడు అదే మార్గంలో వెళుతున్న గువ్వల రమేష్ రెడ్డి అతన్ని రక్షించి ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నాడు, దీంతో చుట్టుపక్కల వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## వైష్ణవి దేవి ఆలయంలో
# వరలక్ష్మి వ్రత పూజలు

చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 08:
పుదీపట్లలోని వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు జరిగాయి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు అమ్మవారి వ్రతాన్ని ఆచరించారు. చుట్టుపక్కల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి తీర్థప్రసాదాలు అందించారు.

# నిండు కుండలా మేకలచిన్నపల్లి నాయన చెరువు



చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు08:
మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకల చిన్నేపల్లి వద్ద గల నాయన చెరువు నిండుకుండలా మారింది గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి చెరువు నిండి మరవ దశకు వచ్చింది. గ్రామానికి సమీపంలోనే చెరువు ఉండటంతో శివారు ప్రాంత ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ కొండలు అడవి ప్రాంతం కావడంతో కొద్దిపాటి వర్షానికి చెరువు నుండి మరవ దశకు వచ్చిందని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాల్సి ఉంది.

## అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా
# డ్రోన్ కెమెరాలతో నిఘా.. ఎస్ ఐ నాగరాజు

రేణిగుంట,చిత్తూర్ ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:



తిరుపతిజిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు రేణిగుంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగరాజు సిబ్బందితో కలిసి డ్రోన్ కెమెరాల ద్వారా రేణిగుంట పట్టణంలో నిఘా నిర్వహించారు.జోహో కంపెనీ వెనుక వైపున ఉన్న బహిరంగ ప్రదేశాలు, అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజ్ సమీపం లోని ఖాళీ స్థలం,కరకంబాడి గ్రామ పరిసరాల్లోని ఖాళీ స్థలాలు, అదేవిధంగా మల్లీమడుగు రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో పర్యవేక్షణ చేపట్టారు.ఈ చర్య బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, గంజాయి వినియోగం, మరియు ఇతర అసాంఘిక కార్యకలా పాలను గుర్తించి అరికట్టడమే లక్ష్యంగా చేపట్టబడిందని రేణిగుంట అర్బన్ ఎస్ఐ తెలిపారు.

# ఎస్.ఐ.ఆర్ ' వ్యతిరేకిస్తూ రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు నిరసన ధర్నా



రేణిగుంట, చిత్తూర్ ఎక్స్‌ప్రెస్,ఆగస్టు 08:
దేశవ్యాప్తంగా పౌరసత్వ చట్ట సవరణను బిజెపి ప్రభుత్వం దొడ్డి దారిన అమలు చేయాలన్న దురుద్దేశంతో బీహార్ రాష్ట్రంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో ఆ రాష్ట్రం ఎన్డీఏ కూటమి అధికారం నిలబెట్టుకోవడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం "ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" ద్వారా 65 లక్షలు మంది ఓటర్లను, ఎన్నికల ఓటర్ల జాబితా నుండి పౌరులు కాదని తొలగించడం దుర్మార్గం అని సిపిఎం పార్టీ రేణిగుంట – ఏర్పేడు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు భారత రాజ్యాంగంలో కల్పించిన "పౌరుల ఓటు హక్కును కోల్పోవడం అంటే ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదం" అని అన్నారు. బిజెపి అధికార దాహంతో మతతత్వ అజెండా అమలులో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకొని బిజెపి పార్టీ నిరంకుశ పాలనను అమలు చేయడానికి ఎస్.ఐ.ఆర్ దేశవ్యాప్తంగా అమలు చేయాలనే కుట్రను రేణిగుంట ప్రజలు, మైనార్టీ ప్రజలు, లౌకిక వాదులు తీవ్రంగా ప్రతిఘటించాలని పిలుపు ఇచ్చారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన "ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" (ఎస్.ఐ.ఆర్) ను వ్యతిరేకిస్తూ.. శుక్రవారం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం పార్టీ – ఆవాజ్ సంఘం – లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు.లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ ఎన్.వి.శివానందం మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం దొడ్డిదారిన "పౌరసత్వ చట్ట సవరణ" అమలు చేయడానికి "ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ" అములుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా మలుచుకుంది. ఎన్నికల ప్రజాస్వామ్యానికే ప్రమాదంగా మారింది. "మత ప్రాతిపదికన పౌరులను విభజించాలని" బిజెపి కుట్ర చేస్తున్నది అన్నారు. భారతదేశంలో ఉండే మన మైనార్టీ ప్రజలను, వలస కార్మికులను, ఐటీ రంగం ఉద్యోగులను ఎస్.ఐ.ఆర్ అమలు ద్వారా ప్రమాదంలో పడేస్తున్నదని అన్నారు. కావున ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తే అడ్డుకుంటామనిలౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ ఎన్.వి. శివానందం అన్నారు.ఆవాజ్ సంఘం రేణిగుంట మండల కన్వీనర్ షాన్వాజ్ మాట్లాడుతూ.. భారతదేశ పౌరులలో అస్పష్టతను సృష్టిస్తోంది, మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో భారీ మార్పులు జరిగాయి. ఇప్పుడు బీహార్ లో 65 లక్షల మంది ఓటర్లు తమ ఓట్లను కోల్పోయా రు, ప్రచురిం చబడిన కొత్త ఓటర్ల జాబితా ప్రకారం చూస్తే, ముస్లిం జనాభా ఎక్కువ ఉన్న చోట చాలా ఓట్లు తొలగించబ డ్డాయి, కాబట్టి కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రభుత్వ ఒత్తిడిలో భాగంగా బిజెపి పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నదని విమర్శించారు. భారత ప్రభుత్వం ఇచ్చిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు కార్డు వంటి పత్రాలను జారీ చేసింది, ఇప్పుడు ఎన్నికల కమిషన్ అది చెల్లదని చెప్పడం బిజెపి కుట్రలో భాగమే. జనన ధృవీకరణ పత్రం మరియు తల్లిదండ్రుల వివరాలు అవసరం అని నన్ను చూపించమంటే అవితన వద్దలేవని అంతమాత్రాననన్ను పౌరుడు కాదని, నా ఓటు హక్కును తొలగిస్తారా అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి కేంద్రఎన్నికల సంఘాన్ని ప్రశ్నించాడు. కాబట్టి ఎస్.ఐ.ఆర్ రూపంలో రాష్ట్రాల వారీగా ఎన్ఆర్సి అమలు చేయడం బిజిపి యొక్క ప్రణాళిక, కాబట్టి ప్రతి పౌరుడు సిఏఏ, ఎన్ఆర్సికి వ్యతిరేకంగా ఎలా పోరాటం చేసి తిప్పుకొట్టామో అదే పద్ధతిలో ఎస్.ఐ. ఆర్‌కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాటంలోకి ముందుకు రావాలని అన్నారు.ఈ నిరసన ధర్నాలో రేణిగుంట– ఏర్పేడు ప్రాంతీయ కమిటీ సిపిఎం పార్టీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, రంగయ్య, ఆవాజ్ సంఘం రేణిగుంట మండల కన్వీనర్ షాన్వాజ్, పట్టణ కన్వీనర్ దిలీప్ భాషా, నిజాముద్దీన్, హబీబ్ ఖాన్, ఖాదర్ బాషా, దస్తగిరి, మహబూబ్ బాషా, అమీర్‌భాష, సిపిఎం నాయకులు సత్య శ్రీ, ఈశ్వరమ్మ, సెల్వరాజ్, రాజశేఖ ర్, వెంకటాద్రి, దీప, భారతి, సులోచన, అమ్ములు, సుబ్రహ్మ ణ్యం, నారాయణ, హేమనాథ్, మహాలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులకు ఋణ మేళా సందర్భంగా
# స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ర్యాలీ




శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు08:
శ్రీకాళహస్తిలోని 5 శాఖలకు చెందిన సిబ్బంది శుక్రవారం సాయంత్రం వ్యాపారస్తులకు ఋణ మేళా ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు శ్రీకాళహస్తి లోని పురవీధులలో ప్రచారం నిర్వహిస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకలైనటువంటి ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ పథకాలను ముఖ్యంగా ఎస్బీఐ కొత్తగా ప్రవేశపెట్టిన బి ఆర్ఇ బిజినెస్ రూల్ ఇంజిన్ పథకం గురించి వివరించారు. ఈ పథకంలో వ్యాపారస్తులయొక్క జిఎస్టి, ఐటీ రిటర్న్స్ అనుసరించి కంప్యూటర్ ద్వారా ఒకే ఒక్క గంట వ్యవధిలో ఋణం మంజూరు చేయబడుతుంది. ఇందుకు 2 కోట్ల ఋణం వరకు ఎటువంటి ఆస్తి తనఖా పెట్టనక్కర లేదు. వ్యాపారస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఫణి కుమార్, ఏడీబీ శాఖ చీఫ్ మేనేజర్ మోహన్ రాజు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ శ్రీకాళహస్తి అన్ని శాఖల ఉద్యోగులు, దేవస్థానం, స్కిట్, కోవనూరు శాఖల మేనేజర్స్ పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డి బెయిలు కోసం దర్గాలో పూజలు



పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:
అన్నమయ్యజిల్లా పీలేరు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి బెయిలు మంజూరు అవ్వాలని రాష్ట్ర మైనారిటీ విభాగ సంయుక్త కార్యదర్శి షాకీర్ ఆధ్వర్యంలో బోదేశావల్లి దర్గాలో ప్రార్థనలు చేశారు ఎంపీ మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమ అరెస్టు చేశారని త్వరలోనే కడిగిన ముత్యముల బయటకు వస్తారన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఉదయ్ ఆనంద్,మసూద్,సునీల్ కుమార్ రెడ్డి,మునీర్,కాలనీ చిన్న రమేష్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, అబిద్, ఉబేద్, రియాజ్, దావూద్, విజయ్, దీపు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 08:
శ్రీకాళహస్తి తొట్టంబేడుమండలం చిట్టతూరు గ్రామం అరుంధతివాడ, మాతమ్మ గుడి కూడలి నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీకాళహస్తి నియోజవర్గ ఇన్చార్జ్ ఇర్ల.రాజా మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజక వర్గం ఎంఆర్పీఎస్ యువసేన అధ్యక్షులు మన్నేపల్లి ఈశ్వర్ మాదిగ, శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు వెంకట ముని మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణయ్య మాదిగ, మహేష్ మాదిగ, బాలరాజు మాదిగ, మోహన్ మాదిగ, చిట్టత్తూరు గ్రామం ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల గస్తీ పెంచండి తలపా దామోదరం రెడ్డి

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:



శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియాఆసుపత్రి, మహిళా కళాశాల విద్యార్థుల భద్రత కొరకు ఆ దారి నందు పోలీస్ గస్తీనీ ఏర్పాటు చేసి ఆకతాయిల ఆగడాలను కట్టడి చేయాలని శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి వినతి పత్రం అంద జేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి మహిళ జూనియర్ కళాశాల వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కళాశాలకు వెళ్లే విద్యార్థులు , హాస్పిటల్ కు వైద్యం కొరకు నిరంతరం వందలాదిగ వచ్చే ప్రజల భద్రత దృష్ట్యా అదే విధంగా ఆకతాయల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ఆ మార్గం గుండా పోలీసుల గస్తీ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, పురుషోత్తం, నాగరాజు, అరుణ్, సంతోష్, జోసెఫ్, చరణ్, సారధి, ఆసిఫ్, తేజ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవరు హత్య కేసులో
# వినుత కోటకు బెయిల్

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:



శ్రీకాళహస్తిలో సంచలనం సృష్టించిన డ్రైవరు రాయుడు హత్య కేసులో జనసేన మాజీ నేత వినుత కోటకు ఈ నెల 6న చైన్నై హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో వినుత కోట మూడవ నిందితురాలిగా ఉంది. జూలై 7న శ్రీనివాసులు అలియాస్ రాయుడు అనే తన డ్రైవరును వినుత కోట దంపతులు హత్య చేశారనే అభియోగంపై తమిళనాడు పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏ-గా చంద్రబాబు (వినుత భర్త), ఏ-2గా షేక్ తాసర్, ఏ-3గా వినుత కోట, ఏ-4గా శివకుమార్, ఏ-5గా గోపి ఉన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు వినుతకు మాత్రమే న్యాయస్థానం వారు బెయిల్ మంజూరు చేశారు. విడుదలైన వినుత కోట అక్కడే పోలీసు స్టేషన్ రోజూ సంతకాలు చేయాల్సి ఉంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వినుత కోట చెన్నైలోనే పోలీసు స్టేషనులో సంతకాలు చేయాల్సి ఉంటుంది.

# వేడుకగా వరలక్ష్మీ వ్రతం

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 08:



వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయానికి సమీపంలోని బ్రహ్మ గుడిలో దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. వరలక్ష్మీ దేవి ప్రతిమను తయారుచేసి వివిధ రకాల ఆభరణాలు, పూలతో అలంకరించి సామూహిక వ్రతం నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు పూజలు జరిపించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 1,200 మంది భక్తులు విడతల వారీగా వ్రతానికి హాజర య్యారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం అధికారులు ప్రసాదాలు, పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు. ఆలయ ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు నాగ భూషణం యాదవ్, రవికుమార్, ప్రసాదాల తయారీ ఇన్చార్జి హరిబాబు యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143